# పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధి





మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తున్న జాజాల జురేందర్, ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యం
- ఎమ్మెల్యే జాజాల సురేందర్
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా ఘన స్వాగతం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 27: సీఎం కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణలో నేడు పల్లెలు కూడా పట్టణాలతో సమానంగా అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. సోమవారం లింగంపేట మండలంలోని అయ్యపల్లి ప్రభుస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శట్పల్లి, పర్మళ్ల, శెట్పల్లి సంగారెడ్డి, సజ్జన్‌పల్లి, ఎక్కపల్లి, ఎక్కపల్లి తండా, కంచుమల్, కొండాపూర్ ముంబోజిపేట్, ముంబోజిపేట్ తండా, భవానీపేట్, జల్దిపల్లి, రాంపూర్, బోనాల్, లింగంపేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందన్నారు. ఎన్నడూ లేని విధంగా రైతును రాజు చేసే చర్యలు, పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లు మూడు గంటల కరెంటుతోని వ్యవసాయం ముందర వడుతదా..? రైతులు ఆలోచించాలన్నారు. పది హస్పర్ల మోటర్లు అసలు మన దగ్గర పనిచేస్తాయా..? వాటి ఖర్చు ఎవరు భరిస్తారని అన్నారు. పొరపాటున కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. మీ మధ్యనే ఉంటూ.. మీ సమస్యలను పరిష్కరించే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో బోనాలు, నృత్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్‌గౌడ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సిద్దారెడ్డి, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, నాయకులు నరహరి, అనిల్‌రెడ్డి, పద్మ గంగారెడ్డి, పోచయ్య, పర్వయ్య, రవీందర్, చంద్రయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ సింధూశర్మ

గాంధారి, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గాంధారిలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సింధూశర్మ సోమవారం పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆమె అక్కడి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసులకు సూచించారు. ఎస్పీ వెంట ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సదాశివనగర్ సీఐ రామన్, గాంధారి ఎస్సై ప్రేమ్‌దీప్ తదితరులు ఉన్నారు.

## సురేందర్ గెలుపు కోసం పాదయాత్ర

ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్ గెలుపొందాలని కోరుతూ వెల్లుట్ల గ్రామానికి చెందిన బొగ్గుల సాయిలు సోమవారం పాదయాత్ర చేపట్టాడు. గ్రామ హనుమాన్ ఆలయం నుంచి బీర్కూర్‌లోని తెలంగాణ తిరుమల ఆలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు.



పాదయాత్ర చేస్తున్న సాయిలు

*- ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 27*

# మీతోనే ఉంటా..

### మైనార్టీలతో ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 27: 'మీతో ఉంటా.. కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా.. మీ అభ్యున్నతికి సహకరిస్తా.. ఎవరేమిచ్చినా తీసుకునే స్థితిలో ఉన్న మిమ్మల్ని.. ఇచ్చే స్థితికి తీసుకువస్తా' అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అభయం ఇచ్చారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి మైనార్టీలతో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరోనా సమయంలో లింగంపేట మదర్సాలో ఉన్న పిల్లల్ని రూ.రెండు లక్షలు వెచ్చించి ఉత్తరప్రదేశ్‌కు పంపించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం షాదీఖానలు, షాదీ ముబారక్ పథకం, కమ్యూనిటీ హాళ్లు, ఖబ్రాస్థాన్లు, పాత మసీదులు, దర్గాల పునరుద్ధరణ కోసం కోట్లాది రూపాయలను వెచ్చించిందన్నారు. కేసీఆర్ మైనారిటీల బంధువు అన్నారు. కులమతాలకతీతంగా పేదరికాన్ని పారదోలే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఇప్పటికే ఎన్నో పథకాలను అమలు చేస్తూ మైనారిటీలలోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గృహలక్ష్మి పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళ ఖాతాలో మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రతి నెలా జమ చేస్తుందని తెలిపారు. ఎక్కడ ఉంటాడో తెలియని నాయకుడిని గెలిపించి కష్టాలు తెచ్చుకోవద్దన్నారు. మైనార్టీలు అందరూ కలిసి సురేందర్‌కు గజమాల వేసి సన్మానించారు. సమావేశంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మొహీనుద్దీన్, నాయకులు ఇమ్రాన్, ముజ్జు, సాయిప్రకాశ్ దేశ్‌పాండే, ఎజాస్ అహ్మద్ మన్సూర్, నల్లమడుగు షరీఫ్, ఇబాదుల్లా, హబీబ్, వాహబ్, నియోజకవర్గంలోని ఆయా మండలాల మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మైనార్టీలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్

## వైభవంగా తులసి లగ్గాలు



పూజ చేస్తున్న మహిళ

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 27: ఎల్లారెడ్డి పట్టణంలో సోమవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు, లగ్గాలు చేశారు. ఉదయం లేస్తూనే తల స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి తులసి చెట్టు వద్ద కృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం ఉసిరికాయ, నైవేద్యాలను సమర్పించారు. అనంతరం 365 వత్తులను కాల్చి మంగళహారతులు ఇచ్చారు. పటాకులు కాల్చారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన బీజేపీ నాయకుడు లింగానికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 27: ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తల చేరికలతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకూ పెరుగుతున్నది. వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జనుపల రాజలింగం సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే సురేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిజాయితీగా పనిచేసే వారికి బీఆర్ఎస్‌లో తగిన ప్రాధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్‌గౌడ్, నాయకులు సుతారి సాయిలు, శివ, ఎడ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచార హోరు..

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి/ సదాశివనగర్, నవంబర్ 27: పోలింగ్ తేదీ సమీపించడంతో నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎల్లారెడ్డి, గాంధారి, నాగిరెడ్డిపేట, సదాశివనగర్ మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ జాజాల సురేందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరాయి.

ఎల్లారెడ్డి పట్టణం, మండలంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగాఎన్నికల ప్రచారం నిర్వహించారు. సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు గోనె శ్రీకాంత్, రఘువీర్‌గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని పల్లెబొగుడతండాలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచే నాయకులను నమ్మి మోసపోవొద్దని, స్థానికంగా ఉండే జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు.



జాన్కంపల్లి ఖుర్దులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమూనా ఈవీఎం ద్వారా కారు గుర్తుకు ఓటేయాలని అవగాహన కల్పించారు. సదాశివనగర్ మండల కేంద్రంతోపాటు వజ్జపల్లి, తిమ్మోజివాడి, తుక్కోజివాడి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సదాశివనగర్‌లో సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, వజ్జపల్లిలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యేగా సురేందర్‌ను గెలిపించాలని కోరారు. వజ్జపల్లిలో సాగర్, మాజీ ఎంపీపీ బంజె విజయా శివకుమార్, తిమ్మోజివాడిలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోన్న పెద్ద నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్ మండలం వజ్జపల్లిలో..



గాంధారి మండలం తిప్పారంలో..